



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 27 జనవరి 2025 పేజీలు : 04


# జిల్లా ప్రగతికి పది సూత్రాలు

- స్ఫూర్తిదాయకంగా 76వ భారత గణతంత్ర వేడుకలు
- వచ్చే ఐదేళ్లలో జిల్లా తలసరి ఆదాయం రెట్టింపు
- జిల్లాను అన్నిరంగాలలో అగ్రస్థానంలో ఉంచుతాం
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ చేతన్



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ చేతన్



జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న జిల్లా కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్న




సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న కలెక్టర్, ఎస్పీ

**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, జనవరి 26, ప్రభాతవార్త**

వచ్చే ఐదేళ్లలో జిల్లా తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని, జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతామని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తిలోని పోలీస్ పెరేడ్ మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం చేశారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. పెరేడ్ వీక్షణ చేసి సాయుధ దళాల నుంచి గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అంతకుముందు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకున్న జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయ్ సారథి, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసులు, ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ సందేశాన్ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చదివి వినిపించారు. ఎందరో మహనీయుల వీరోచిత పోరాటాలు, అపురూప త్యాగాల ఫలంగా సిద్ధించిన స్వతంత్ర భారతావని సర్వసత్తాక, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా 1950 జనవరి 26న అవతరించిందన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాకు ఆంధ్రప్రదేశ్ చిత్రపటంలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చారిత్రక, ఆధ్యాత్మిక, శిల్పకళా వైభవానికి ప్రత్యేకగా నిలుస్తోందన్నారు. 2047 నాటికి నూరుశాతం అక్షరాస్యతను పెంపొందించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలో 2022 23 సంవత్సరంలో వున్న తలసరి ఆదాయం రూ.1,98,880 నుండి 202829 నాటికి రూ. 4,32,189 సాదించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. 202425 ఖరీఫ్, రబీ సీజనులలో 104874 క్వింటాళ్ళ వేరుశనగ, కందిపప్పు, శనగ, రాగి విత్తనాలను రూ.39.79 కోట్ల రాయితీతో 128231 మంది రైతులకు సరఫరా చేశామన్నారు. 4,55,761 మంది రైతులకు రూ.6647 కోట్ల పంట రుణాలను బ్యాంకుల ద్వారా అందించామన్నారు. ఖరీఫ్ 2024 లో పంటలు వేయని మిగులు భూములలో 15009 క్వింటాళ్ళ ప్రత్యామ్నాయ పంట విత్తనాలను 80 శాతం రాయితీపై రూ.10.60 కోట్ల సబ్సిడీతో రైతులకు సరఫరా చేశామన్నారు. జిల్లాలోవున్న 11 వసతి గృహాలలో 1,950 మంది విద్యను అభ్యసిస్తున్నారని, సివిల్ సర్వీసెస్, ప్రిలిమ్స్ పరీక్షలలో పాసైన గిరిజన విద్యార్థికి ప్రోత్సాహక బహుమతిగా రూ.1 లక్ష అందించమన్నారు. 26 వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పనకు రూ.585.91 లక్షలు మంజూరు చేశామన్నారు. చంద్రన్న స్వయం ఉపాధి, కాపు స్వయం ఉపాధి పథకం కింద 345 మంది లబ్దిదారులకు 50 శాతం సబ్సిడీతో రూ.5.80 కోట్ల సబ్సిడీ, రూ 5.80 కోట్ల బ్యాంక్ రుణము మంజూరు చేసామన్నారు. జిల్లాలో 2,207 మెయిన్ అంగన్వాడీ కేంద్రాలు, 617 మినీ అంగన్వాడీ కేంద్రాల ద్వారా1,08,752 మంది పిల్లలకు పౌష్టిక ఆహారము పంపిణీ చేసామన్నారు. గృహహింస చట్టం క్రింద 28 కేసులు నమోదు చేసామన్నారు. 73 బాల్యవివాహాలను అడ్డుకున్నామన్నారు. అన్ని బ్యాంకులు కలిపి రూ.7,893 కోట్లు వ్యవసాయ రంగ రుణాలు పంపిణీ చేశాయన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, అన్ని శాఖల శాఖాధిపతులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్ణ అనంత సాధనే లక్ష్యం

- 10 సూత్రాలతో రాబోయే ఐదేళ్లలో జిల్లా తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రణాళిక రూపొందించి కృషి చేస్తున్నాం
- జిల్లాను అన్నిరంగాలలో అగ్రస్థానంలో ఉంచుతాం - నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు
- జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం కలెక్టరేట్ జనవరి 26 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ముందుగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. తదనంతరం పెరేడ్ వీక్షణ చేసి సాయుధ దళాల నుంచి గౌరవ వందనాన్ని జిల్లా కలెక్టర్ స్వీకరించారు. అంతకుముందు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు చేరుకున్న జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ సందేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చదివి వినిపించారు. అందరికీ నమస్కారం.. 76వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా ఈ వేడుకలలో పాల్గొనటానికి విచ్చేసిన స్వాతంత్ర్య సమర యోధులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, అనధికారులకు, విద్యార్థినీ విద్యార్థులకు, పాత్రికేయులకు, జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల వీరోచిత పోరాటాలు, అపురూప త్యాగాల ఫలంగా సిద్ధించిన స్వతంత్ర భారతావని లౌకిక, ప్రజాస్వామ్య, సార్వభౌమ, గణతంత్ర దేశంగా 1950 జనవరి 26వ తేదీన అవతరించిందన్నారు. అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా మనం సగర్వంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు, అవకాశాలను కల్పిస్తూ భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందించిన పవిత్ర రాజ్యాంగం పునాదిగా సమున్నతమైన, సుధృడమైన ప్రజాస్వామ్య సౌధాన్ని మనం నిర్మించుకున్నామన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, దేశ పౌరులుగా మన విధులు, బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తించడం మనందరి కర్తవ్యమని, మన సంస్కృతి, విజ్ఞానం, ఆధ్యాత్మికతలు విశ్వవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. మన సహనశీలత, సోదర భావం, మానవతా విలువలు అన్నిదేశాలకు ఆచరణీయమైనాయని, అదే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన మన రాజ్యాంగ గొప్పతనమన్నారు.సంపన్న, ఆరోగ్య మరియు ఆనందమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ ను ఆవిష్కరించారని, అదే క్రమంలో రాబోయే 5 సంవత్సరాలలో జిల్లా తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రణాళిక రూపొందించి కృషి చేస్తున్నామన్నారు. స్వర్ణ అనంత సాధించేందుకుగాను ఉద్యాన పంటలు, లైవ్ స్టాక్, రెనెవబుల్ ఎనర్జీ, పరిశ్రమలు, పర్యాటక రంగాలు గ్రోత్ ఇంజన్స్ గా గుర్తించామన్నారు. ఉద్యానవన పంటల అభివృద్ధిలో భాగంగా అరటి, మామిడి, టమోటా, చీని, మిరప పంటలను ప్రోత్సహిస్తూ క్లస్టర్ ఏర్పాటు చేశామని, లైవ్ స్టాక్ లో గొర్రెల పెంపకం, పాల ఉత్పత్తి, కోళ్ల పెంపకం లాంటి అంశాల అభివృద్ధికి దృష్టి సారించామని, రెనెవబుల్ ఎనర్జీ కింద సోలార్, విండ్ ప్రాజెక్ట్స్ తీసుకొస్తాం మరియు ఇంటింటికి సోలార్ రూఫ్ టాప్ ప్యానల్స్ అమరుస్తామని, పరిశ్రమల ఏర్పాటులో భాగంగా కూడేరు వద్ద ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నాం మరియు రాప్తాడు వద్ద ఎంఎస్ఎంఈ పార్క్ ను మరింత అభివృద్ధి చేస్తామని, టూరిజం అభివృద్ధిలో భాగంగా రిలీజియస్ సర్క్యూట్, హెరిటేజ్ సర్క్యూట్, ఎకో టూరిజం సర్క్యూట్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ 76వ గణతంత్ర దినోత్సవ సంతోష సమయాన మన అనంతపురం జిల్లాను అన్నిరంగాలలో ముందంజలో ఉంచటానికి కృషిచేస్తూ.. జిల్లాలో అమలౌతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమలను సంగ్రహంగా మీకు వివరిస్తున్నానన్నారు.

## ఎంతగానో ఆకట్టుకున్న శకటాలు..సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్



స్టాళ్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్



విద్యార్థినిలతో జిల్లా కలెక్టర్, ఎస్.పి.

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 26 ప్రభాతవార్త**

నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పెరేడ్ వీక్షణ చేసి సాయుధ దళాల నుండి జిల్లా కలెక్టర్ గౌరవవందనం స్వీకరించారు. ఇందులో భాగంగా పోలీసు జాగిలాలు, అగ్నిమాపక శాఖ వారు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం జాతీయత ఉట్టిపడేలా నిర్వహించిన శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఏర్పాటు చేసిన స్టాళ్లు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పోలీస్ హెడ్ క్వార్టర్స్ రక్షక ఫ్రీ ప్రైమరీ పాఠశాలకు చెందిన 48 మంది విద్యార్థులు నిర్వహించిన మ్యూజికల్ డ్యాన్స్ ఆకట్టుకుంది. కురుగుంట కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు 70 మంది ఐదు నిమిషాల పాటు నిర్వహించిన ఇదే మన భారతం అనే పాట, కూడేరు కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు 95 మంది నిర్వహించిన దేశ్‌కి రంగేలా అనే పాట, గార్లదిన్నె కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంకు చెందిన 96 మంది విద్యార్థులు నిర్వహించిన చూడచక్కని తల్లి చుక్కల్లో జాబిల్లి అనే పాట, అనంతపురం విశ్వభారతి ఉన్నత పాఠశాలకు చెందిన 120 మంది విద్యార్థులు మేరా భారత్ అనే పాట, పామిడి టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 70 మంది విద్యార్థులు నిర్వహించిన సంఘటన ఒక యజ్ఞం అనే పాట, బుక్కరాయసముద్రం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన 95 మంది విద్యార్థులు జయహో అంటూ చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వీటితో బుక్కరాయసముద్రం కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం మొదటి స్థానంలో నిలిచారు. గార్లదిన్నె కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయం రెండవ స్థానంలో, కురుగుంట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం మూడవ స్థానంలో నిలవగా వారికి బహుమతులు అందచేశారు. అంతకుముందు 7 మంది జిల్లా అధికారులు, 257 మంది జిల్లా, నియోజకవర్గం, మండల అధాకారులకు ఉత్తమ అవార్డులను జిల్లా కలెక్టర్ అందచేశారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో శకటాల ప్రదర్శన నిర్వహించగా ఇందులో డిఎంహెచ్ఒ మొదటి స్థానంలో నిలవగా, రెండవ స్థానంలో డ్వామా, అటవీశాఖ, మూడవ స్థానంలో ఎడిసిసి బ్యాంకు శకటాలు నిలిచి బహుమతులు గెలుచుకున్నాయి. అనంతరం ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, మెప్మా, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, వెలుగు, ఏపిఎస్ఏసిడిసి, ఇరిగేషన్ ప్రాజెక్ట్, వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, సంక్షేమశాఖ స్టాళ్లు, మత్స్యశాఖ, జిల్లా పోలీస్ శాఖ, చేనేత, జౌళిశాఖ, సర్వే, భూమి రికార్డులశాఖ, పట్టు పరిశ్రమశాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ, పశుసంవర్ధకశాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేసిన స్టాళ్లను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న పరిశీలించారు. ఇందులో ఏపిఎస్‌పిడిసిఎల్ మొదటి స్థానంలో, ఏపిఎంఐపి రెండవ స్థానం, ఐసిడిఎస్ మూడవ స్థానంలో నిలిచాయి.

## హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే..విధుల నుంచి తొలగిస్తా



రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**చెన్నేకొత్తపల్లి, జనవరి, 26, ప్రభాతవార్త**

సత్యసాయి జిల్లా మండల కేంద్రమైన చెన్నై కొత్తపల్లి, బీసీ హాస్టల్ లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ఘటనపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత అలాగే,జౌళి శాఖమంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమశాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మంత్రి సవిత కలెక్టర్ తోనూ. బీసీ సంక్షేమ శాఖాధికారులతోనూ ఫోన్లో మాట్లాడారు. చెన్నేకొత్తపల్లి బాలుర హాస్టల్ లో మధ్యాహ్న భోజనం ఎందుకు సమకూర్చలేదని మంత్రి ఆరా తీశారు. హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణి సరికాదని మండిపడ్డారు. తక్షణమే విద్యార్థులకు భోజనం సదుపాయం కల్పించాలని, రాత్రికి కూడా ఎటువంటి లోటూ రానివ్వొద్దని స్పష్టంచేశారు. విద్యార్థులను ఆకలితో బాధపడేలా చేసిన సీకే పల్లి బీసీ బాలుర హాస్టల్ హెచ్ డబ్ల్యూవో నారాయణ స్వామిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఫోన్లో కలెక్టర్ ను మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్ డబ్ల్యూవోను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ టీఎస్ చేతన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఘటనకు సంబంధించి విచారణ చేపట్టి వివరాలు అందివ్వాలన్నారు. అధికారులపై నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారని, వారిని కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు. హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, సహించేది లేదని, అవసరమైతే అటువంటి హెచ్ డబ్ల్యూవోలను, ఇతర సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తామని మంత్రి సవిత హెచ్చరించారు.

## అనంతపురం నగరంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల చిత్రమాలిక














02ATP26_02ATP26.qxd 27-01-2025 AM 12:03 Page 1



## రెపరెపలాడిన జాతీయ పతాకం



వేడుకలలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి
◄ జెండా ఆవిష్కరిస్తున్న విద్యుత్ శాఖ డి.ఈ

**హిందూపురం టౌన్ జనవరి 26 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణం రూరల్ పరిధిలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హిందూపురం పట్టణంలోని విద్యుత్ శాఖ డి.ఈ కార్యాలయంలో డి.ఈ భూపతి జెండా ఆవిష్కరించి వందనం చేశారు హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బలరామిరెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని ప్రసంగించారు అదేవిధంగా హిందూపురం మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలలో పాల్గొన్నారు స్థానిక సరస్వతి విద్యా మందిరం ఆధ్వర్యంలో వాసవి క్లబ్ సహకారంతో 1000 అడుగుల జాతీయ జెండా పతాకం ప్రదర్శించారు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ వేడుకలలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రసంగించారు హిందూపురం రూరల్ తూముకుంట పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, సర్పంచ్ రత్నమ్మలు జెండా ఆవిష్కరించి ప్రసంగించారు హిందూపురం పట్టణం రూరల్ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## వెటర్నరీ అధికారికి ఉత్తమ అవార్డు

**హిందూపురం టౌన్ జనవరి 26 ప్రభాతవార్త**



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న అశ్వర్థ నారాయణ

హిందూపురం రూరల్ మండలం మలుగూరు పశువైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ వెటర్నరీ అధికారి అశ్వర్థ నారాయణకు ఉత్తమ అవార్డు లభించింది గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం పుట్టపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా అశ్వర్థ నారాయణ అవార్డు అందుకున్నారు గత 27 సంవత్సరాలుగా పశు వైద్య శాఖలో అశ్వత్ నారాయణ ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ అవార్డు లభించింది దీంతో పశువైద్య శాఖ అధికారులు సిబ్బంది అస్వర్ధన్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా అశ్వర్థ నారాయణ మాట్లాడుతూ తనకు ఉత్తమ అవార్డు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మరింత అంకితభావంతో విధులలో సేవలు అందిస్తానని తెలిపారు.

## గత ప్రభుత్వం బీసీ,ఎస్సీ,ఎస్టీలను విస్మరించింది



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ

**మడకశిర టౌన్ జనవరి 26 ప్రభాతవార్త**

గత ఐదు సంవత్సరాల హయాంలో జగన్మోహన్ రెడ్డి వైయస్ తండ్రి కుటుంబం మీద పెట్టిన దృష్టి బీసీ,ఎస్సీ, ఎస్టీ ల మీద పెట్టలేకపోయారని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నడూ కూడా బీసీ, ఎస్సీ ఎస్టీలకు పెద్ద పీఠం వేయలేకపోయారని, జగన్ వారి నాయకుల చుట్టూ మేమందరం గతంలో వడ్డే ఓబన్న విగ్రహం పెట్టడానికి ఎన్ని సార్లు ప్రయత్నించిన గత ప్రభుత్వం ఎందుకో ఆ అమరవీరుడు విస్మరించి జగన్ రెడ్డి కుటుంబ బంధువులకు మాత్రమే పెద్ద పీఠం వేసిందన్నారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత. ముగ్గురు సహాయ సహకారాలతో మడకశిర నియోజకవర్గం ఏఆర్ రోప్పం గ్రామంలో వడ్డే ఓబన్న జయంతి విగ్రహ ఆవిష్కరణలను ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు, మడకశిర నియోజక వర్గమే కాకుండా రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో బీసీ, వేసి ఎస్సీ, ఎస్టీలకు పెద్ద పీఠం వేస్తూ ఎవరైతే ఆర్థికంగా వెనుకబడినటువంటి సామాజిక వర్గాలు ఉన్నాయో వారికి అభివృద్ధి చేసే ప్రయత్నంలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివాజీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



తహశీల్దారు కార్యాలయంలో జెండా ఎగరేస్తున్న దృశ్యం

**గుడిబండ జనవరి 26 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు, కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ క్రమంలో తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు కళ్యాణ్ చక్రవర్తి జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో భూ రీసర్వే డిప్యూటీ తహశీల్దారు రామ్ భూపాల్ రెడ్డి,ఎ.ఎస్ఐ చంద్రశేఖర్, కానిస్టేబుల్స్ మహమ్మద్ రఫీ, వీఆర్ఓలు తదితర తహశీల్దారు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



తహసిల్దార్, ఎంపీడీవోల కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ దృశ్యం

**అమరాపురం జనవరి 26 ప్రభాతవార్త**

మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రజత కుమారి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ ఫాల్, ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో రామారావు ,ఎంపీపీ ఈరన్న, పోలీస్ స్టేషన్ నందు ఎస్సై ఇషాక్ భాష, గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ వాగేష్, గ్రామ కార్యదర్శి సుధాకర్, ఎస్సీ హాస్టల్ నందు వార్డెన్ మాధవి, సింగల్ విండో కార్యాలయం నందు మంజునాథ్, గురుమూర్తి, ఎంఈఓ కార్యాలయం నందు ఎంఈఓ రాఘవయ్య, విద్యుత్ కార్యాలయం నందు ఏఈ సిద్దేశ్వర, ఆదర్శ పాఠశాల యందు ప్రిన్సిపాల్ ఓబుళపతి, కేజీబీవీ పాఠశాల యందు ప్రిన్సిపాల్ శోభారాణి, ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయుడు రఘు,వ్యవసాయ కార్యాలయం నందు ఏవో మంజునాథ్ లు తమ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి విద్యానికేతన్, వాసవి పాఠశాల, ఎంజీఎం పాఠశాల, జెకె పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

## ఉత్తమ వార్డెన్‌గా సికిందర్ బాషా



కలెక్టర్ నుంచి అవార్డును అందుకుంటున్న సికిందర్ బాషా, నాగరాజు

**అగళి, జనవరి 26 ప్రభాతవార్త**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అగళి, మ ధూడి, వెనుకబడిన బాలుర వసతి గృహం వార్డెన్ సికిందర్‌బాషాను ఉత్తమ వార్డెన్‌గా ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కలెక్టర్ నుంచి బాషా ప్రశంసా పత్రం అందుకున్నారు. వారు వార్డెన్‌గా విద్యార్థులకు మంచి సేవలు అందించారని, విద్యార్థులను తన సొంత కొడుకుల్లా చూసుకుని పాఠాలు బోధించడం వారికి అందించే సౌకర్యాలపై ఎప్పుడూ ఆరాదించి అప్రమత్తంగా ఉండటం, వారు చేస్తున్న పని. అందుకే వారి సేవలను కలెక్టర్ గుర్తించి అవార్డును అందించారు. ఉత్తమ వార్డెన్‌గా ఎంపికైనందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా సెరికల్చర్ టెక్నికల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న నాగరాజును, ఉత్తమ టెక్నీషియన్‌గా కలెక్టర్ ఎంపిక చేశారు. కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాన్ని, అవార్డును అందుకున్నారు. రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని తెలిపారు. అదే విధంగా అగళి ఎమ్మార్సీలో పని చేస్తున్న మల్లేష్‌ను జిల్లాలో ఉత్తమ అటెండర్‌గా ఎంపిక చేయడం పట్ల ఎంఈఓ భాస్కర్, చంద్రశేఖర్‌నాయుడు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జెండావందనం చేస్తున్న దృశ్యం

**లేపాక్షి, జనవరి 26 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లేపాక్షితో పాటు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నరసింహమూర్తి, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ నరేంద్ర, ఎంఆర్‌సి కార్యాలయంలో ఎంఇఓ నాగరాజు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మహబూబ్‌బాషా, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ సుందర్రాజు, నవోదయ విద్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు అరుణ మువ్వన్నెల జెండాను ఎగురవేసి జెండావందనం చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దేశ నాయకుల చిత్రపటాలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మైదుగోళం మసీదు ప్రాంగణంలో టిప్పుసుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు ఉమర్‌ఫరూక్‌ఖాన్ ఉర్దూ పిల్లలకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ రామచంద్రారెడ్డి, నాయకులు మూర్తి, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ అవార్డ్అందుకొన్న డాక్టర్ మంజువాణి



ప్రశంసా పత్రాన్ని అందుకొంటున్న డాక్టర్ మంజువాణి

**మడకశిర జనవరి 26 ప్రభాతవార్త**

వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో శ్రీ సత్య సాయి జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వకార్యక్రమాల అమలులో అత్యుత్తమ పనితీరు ప్రదర్శించినందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మంజువాణి కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ గా డాక్టర్ పి ఎస్ మంజువాణి అనతికాలంలోనే అందరి ప్రశంశలు పొందారని ఈ నేపథ్యంలో ఉత్తమ అవార్డు పొందడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

## రిపబ్లిక్ డే వేడుకలకు దూరంగా ఆ మూడు సచివాలయాలు



రిపబ్లిక్ డే వేడుకలు జరపని సచివాయాలు ఇవే

**గోరంట్ల, జనవరి 26 ప్రభాతవార్త**

దేశంలో ప్రతి పౌరుడు ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలను దేశభక్తిని ఇనుమడించుకుని ఆయా వేడుకల్లో పాల్గొని తన్మయం పొందే మధుర క్షణాలు తీపి జ్ఞాపకాలు నెమరువేసుకునే సందర్భంలో ప్రభుత్వ ఉద్యోగులుగా వుండి ఈ వేడుకలను నిర్లక్ష్యం చేస్తూ ఏకంగా కార్యాలయాలకు తాళాలు వేసి జాతీయ జెండా ఎగురవేయకపోవడంపై సర్వత్ర ఆ ఉద్యోగులపై దేశభక్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ సంఘటన 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం గోరంట్ల పట్టణంలోని 1వవార్డు ఎంఆర్‌సి కార్యాలయం ఆవరణలోని 5వ సచివాలయం, కూరగాయలమార్కెట్ వద్ద వున్న నాల్గవ సచివాలయం, పట్టణ ప్రధాన రహదారిలోని చావడి వద్ద వున్న సచివాలయాల్లో రిపబ్లిక్ డే వేడుకలు జరపకుండా ఉదయమే తాళాలు వేసేయడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

**ఎంపిడిఓ నరేంద్రకుమార్ వివరణ :** ఈ విషయమై స్థానిక ఎంపిడిఓ నరేంద్రకుమార్‌ను వివరణ కోరగా అందుకు ఆయన స్పందిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖచ్చితంగా ప్రతి సచివాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని గోరంట్ల పట్టణంలోని ఈ సచివాలయాల్లో వేడుకలు జరగకపోవడం కరెక్ట్ కాదని, ఈ సంఘటనపై విచారణ జరుపుతామన్నారు.

## మందకృష్ణ కు పద్మశ్రీ అవార్డు రావడం సంతోషకరం

### తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్

**గుడిబండ జనవరి 26 ప్రభాతవార్త:**

దళిత జాతి కోసం అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్ సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి ప్రయోజనం,ప్రగతి కోసం తన జీవితాన్ని అంకితం చేసి అనేక ఆటుపోటులను అధిగమించి జాతికి అవసరమైన ఫలాలను అందించిన మాదిగల గుండె చప్పుడు మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ దక్కడం చాలా సంతోషకరమైన విషయమని ఈ క్రమంలో ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాని అన్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రాజ్యాంగ పీఠిక నమూనా సెల్ఫీ పాయింట్

**పుట్టపర్తి, జనవరి 26 (ప్రభాతవార్త)**



భారత రాజ్యాంగ నమూనా సెల్ఫీ పాయింట్ వద్ద జిల్లా కలెక్టర్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్పీ రత్న

భారత రాజ్యాంగం సాక్షిగా నేడు భారత పౌరులు అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలు... అక్షర రూపంలో ఆవిష్కృతం అయ్యాయి. 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం పుట్టపర్తి లోని పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ పీఠిక నమూనా సెల్ఫీ పాయింట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రజాదరణ పొందింది. పైన అశోక చక్రం.. చుట్టూ కళాత్మకమైన ఫోటో ఫ్రేమ్... మధ్యలో భారత రాజ్యాంగ సారాంశాన్ని అందమైన అక్షరాలుగా లిఖించారు. ఈ నమూనా సర్వసత్తాక, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశానికి పూర్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించిన అలనాటి నేపథ్యానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది. ఆహూతుల్లో దేశభక్తిని రాజ్యాంగ స్ఫూర్తిని నింపింది. గుండెల నిండా భారతీయులు స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్న ఈ గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా వి. ఎస్పీ రత్న తో పాటు పలువురు అధికారులు, ప్రజలు ఈ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో నరసింహనాయుడు

**బత్తలపల్లి, జనవరి 26 ప్రభాతవార్త**

మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు తమ కార్యాలయాల ఎదుట పతాకావిష్కరణ చేసి జాతీయ పతాకానికి గౌరవ వందనం చేశారు. అనంతరం, విద్యార్థులకు వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తపసీల్దార్ స్వర్ణలత జెండాను ఎగురవేసి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ బగ్గిర త్రివేణి స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పూజలు నిర్వహించగా, ఎంపీడీఓ నరసింహనాయుడు జెండాను ఎగురవేశారు. పశువైద్యశాలలో ఏడి శ్రీనివాసులు జెండాను ఎగురవేశారు వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ ఓబిరెడ్డి. పోలీసు స్టేషన్లో ఎస్ఐ సోమశేఖర్ పతాకావిష్కరణ చేశారు. భారతి మండల సమాఖ్యలో ఏపీఎం సుదర్శన్ రాజు జెండా ఎగురవేశారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రవేట్ సంస్థలు, కార్యాలయాల్లో ఉండాలు ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. గ్రామ సచివాలయాల్లో సర్పంచులు, కార్యదర్శులు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ కోటి నరేష్, కోఆప్షన్ కరీంసాద్, ఆయా కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ సత్యనారాయణ

**చెన్నేకొత్తపల్లి, జనవరి, 26(ప్రభాతవార్త )**



ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఎస్సై సత్యనారాయణ

76వ గణతంత్ర దినోత్సవం లో ఉత్తమ అవార్డును, చెన్నై కొత్తపల్లి ఎస్సై సత్యనారాయణ అందుకున్నారు, ఆదివారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి లో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ఎస్సై సత్య నారాయణ ఈ అవార్డు అందుకున్నారు, ఈ సందర్భంగా, చెన్నై కొత్తపల్లి మండల ప్రజలు, నాయకులు, పోలీస్ సిబ్బంది, ఎస్సై సత్యనారాయణకు, అభినందనలు తెలియజేశారు

## 76వ గణతంత్ర దినోత్సవ సందర్బంగా కుట్టుమిషన్లు అందించిన నాగార్జున



పాఠశాలకు కుట్టుమిషన్లు అందిస్తున్న జనసేన నాగార్జున

**మడకశిర జనవరి 26 ప్రభాతవార్త**

మండలపరిధిలోని బుల్లాసముద్రం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యా యులు విశ్వనాథ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుల చిత్ర పటా లకు పూల మాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థులకు స్వీట్లను పంచిపెట్టారు. అనంతరం జనసేన నాయకుడు నాగార్జున పాఠశాలకు 6 కుట్టుమిషన్లను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది జనసేన జిల్లా కార్యదర్శి ఆనందకృష్ణ, మాజీ సర్పంచ్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జెండా ఎగురవేస్తున్న దృశ్యం, పిల్లలకు వాటర్ బాటిల్స్ ఇస్తున్న దృశ్యం

**మడకశిర జనవరి 26 ప్రభాతవార్త**

మండలపరిధిలోని జమ్మానిపల్లి గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుల చిత్ర పటా లకు పూల మాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండా ఎగురవేసి విద్యార్థులకు విద్యార్థుల తల్లి తండ్రులకు పూర్వ విద్యార్థులకు స్వీట్లను పంచిపెట్టారు. అనంతరం జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల కు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పధానోపాధ్యాయులు సురేష్ ఉపాధ్యాయురాలు విజయ లక్ష్మి విద్యా కమిటీ చైర్మన్ నారాయణ వైస్ చైర్మన్ రామ లక్ష్మమ్మ అంగన్వాడీ టీచర్ ఈశ్వరమ్మ గ్రామస్తులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బీసీ హాస్టల్ వార్డెన్ నిర్వాకం వల్ల విద్యార్థులు పస్తులు



హాస్టల్ విద్యార్థులను విచారిస్తున్న ధర్మవరం ఆర్డీవో..

**చెన్నేకొత్తపల్లి, జనవరి, 26(ప్రభాతవార్త )**

చెన్నే కొత్తపల్లి మండల కేంద్రంలోని బీసీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ నిర్వాకం వల్ల విద్యార్థులు పస్తులు ఉండాల్సిన దుస్థితి పట్టింది,ఆదివారం రిపబ్లిక్ డే వేడుకలు, అనంతరం వార్డెన్ మధ్యాహ్నం భోజనం పెట్టకపోవడంతో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,దృష్టికి వెళ్ళింది దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు దీంతో కలెక్టర్ హుటాహుటిన ధర్మవరం ఆర్డీవోనూ విచారణకు కోసం హాస్టల్ కు పంపించారు అక్కడ హాస్టల్ విద్యార్థులు తో ఆర్డిఓ మాట్లాడారు విద్యార్థులతో రిపోర్టు తీసుకుని వెళ్లి పోయారు ఈ హాస్టల్, లోని విద్యార్థులు,మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు గణతంత్ర వేడుకలకు మోడల్ స్కూల్ కి వెళ్లారు, ఆదివారం రిపబ్లిక్ డే కార్యక్రమం అనంతరం మోడల్ స్కూల్ విద్యార్థులు మధ్యాహ్న భోజనం కోసం బీసీ బాయ్స్ హాస్టల్ కు వెళ్లారు భోజనం లేదు మీ స్కూల్లోనే భోజనం చేసి పెడతారు అక్కడే, భోజనం, చేయండి అని హాస్టల్ వార్డెన్ విద్యార్థులను వెనక్కి పంపించారు విద్యార్థులు చేసేది లేక వారి వద్ద ఉన్న డబ్బులతో, అంగట్లో, తినుబండారాలు కొనుక్కొని తిని ఆకలి తీర్చుకున్నారు హాస్టల్ వార్డెన్ ప్రవర్తన సరిగా లేదని గతంలో కూడా ఆర్డీవోకు ఫిర్యాదు చేయడం జరిగిందని, వార్డెన్ హాస్టలుకు మద్యం వస్తున్నాడని స్థానికులు అంటున్నారు, ఇప్పటికైనా, హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకొ వాళ్లని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## హిందువులకు క్షమాపణ చెప్పిన దేశం మైనారిటీ నాయకుడు

### - దాదు అరెస్టు - ఈనెల 31 వరకు రిమాండ్

**పెనుకొండ జనవరి 26 ప్రభాతవార్త**



క్షమాపణ చెప్తున్న దేశం మైనార్టీ నాయకుడు దాదు

పట్టణంలో శనివారం రాత్రి చోటు చేసుకున్న సంఘటనకు విచారం వ్యక్తం చేస్తు హిందువులకు శివ స్వామి భక్తులకు తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు దాదు (నదిముల్లా) క్షమాపణలు తెలిపారు. క్షమాపణలు తెలియజేస్తూ వీడియో ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వీడియో సారాంశం ఇలా ఉంది దాదు అను నేను నా కారు డోర్ తీసినపుడు శివమాల ధరించిన వ్యక్తి యొక్క ఆటో కు తగిలింది. ఆ విషయంలో నాకు స్వామికి గొడవ జరిగింది, ఆ సమయంలో దురదృష్టవశాత్తు అది మేము ఇద్దరం కొట్టుకునేదాకా వెళ్ళింది. నాకు హిందు సోదరులతో ఎలాంటి శత్రుత్వం లేదు. అలా ఉంటే నేను పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం వెళ్ళేవాడిని కాదు. మరియు ప్రతి సంవత్సరం వినాయక పండుగకు చందాను కూడా ఇస్తున్నాను . ఆ రోజు జరిగిన సంఘటన దురదృష్టవశాత్తు ఆవేశంలో జరిగినదే కానీ ఉద్దేశ పూర్వకమైనది కానే కాదు.ఆరోజు జరిగిన ఈ తప్పును నేను మనస్ఫూర్తిగా ఒప్పుకుంటూ స్వామికి మరియు హిందూ సోదరులకు క్షమాపణ కోరుకుంటున్నాను అంటూ వీడియో విడుదల చేశారు...

**అరెస్టు ఈనెల 31 వరకు రిమాండ్:** శనివారం రాత్రి శివమాల ధరించిన శ్రీనివాసులు అనే వ్యక్తి పై దాడికి పాల్పడిన దాదు (నదీముల్లా) ను ఆదివారం పట్టణ సమీపంలో జాతీయ రహదారిపై అరెస్టు చేసి స్థానిక మెజిస్ట్రేట్ ముందు హాజరపరిచినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. మెజిస్ట్రేట్ ఈనెల 31వ తేదీ వరకు రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు

## పిల్లల భవిష్యత్తుకు గుర్తింపు శిశు ఆధార్

### మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వరలక్ష్మి

**సత్య సాయి జిల్లా వైద్యము జనవరి 26 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న వరలక్ష్మి

పిల్లల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన గుర్తింపు శిశు ఆధార్ అని, ప్రతి శిశువుకు ప్రభుత్వం ఇచ్చే ఒక ప్రత్యేకమైన గుర్తింపు సంఖ్య అని శ్రీ సత్యసాయి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వరలక్ష్మి పేర్కొన్నారు. శిశు ఆధార్ లో వచ్చు సంఖ్య పిల్లల జన్మ రుజువుగా పని చేస్తుంది, వారికి అనేక ప్రభుత్వ సేవలు పొందడానికి సహాయపడుతుంది అన్నారు. పిల్లలను ఇతర పిల్లల నుండి వేరు చేయడానికి సహాయపడుతుందని,స్కూలు అడ్మిషన్లు, పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అనేక ప్రభుత్వ సేవలకు ఇది అవసరం అని తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాల ద్వారా పిల్లలకు ఆర్థిక సహాయం అందించడానికి సహాయపడుతుంది అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లావ్యాప్తంగా మహిళా శిశు సంక్షేమ శాఖ కు చెందిన 12 ప్రాజెక్టులలో “0 నుండి 6 సంవత్సరాల“లోపు గల పిల్లలు 1,08,857 మంది ఉంటే వారిలో 68,105 మంది మాత్రమే ఆధార్ పొంది ఉన్నారని, మిగిలిన 40,752 మంది ఇంకా ఆధార్ నమోదు చేసుకోలేదని కనుక అట్టి వారిని గుర్తించి ప్రాజెక్ట్ సిడిపిఓలు ,సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి త్వరితగతిన ఆధార్ నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.అందుచేత జిల్లాలో ప్రతి “0 నుండి 6 సంవత్సరాల“లోపు గల పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల శిశు ఆధార్ కొరకు కావలసిన పత్రాలు,పిల్లల జన్మ నమోదు ధృవీకరణ పత్రం,తల్లిదండ్రుల ఆధార్ కార్డులు,నివాసం ధృవీకరణ పత్రం,సమీపంలోని శిశు ఆధార్ నమోదు కేంద్రాన్ని సందర్శించి లేదా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. శిశువుకు 5 సంవత్సరాలు వయసు వచ్చే వరకు బయోమెట్రిక్ డేటా (ఫింగర్‌ప్రింట్లు మరియు ఐ రిస్ స్కాన్) తీసుకోరు.ఆధార్ కార్డు ఒకసారి మాత్రమే జారీ చేయబడుతుంది.మీరు మీ పిల్లల ఆధార్ కార్డును ఆన్‌లైన్‌లో కూడా అప్‌డేట్ చేయవచ్చు.కాబట్టి, పిల్లలకు త్వరగా శిశు ఆధార్ కార్డును పొందాలని ఆమె సూచించారు.

## జీవితభీమా సంస్థ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మడకశిర జనవరి 26 ప్రభాతవార్త**

స్థానిక జీవిత భీమా సంస్థ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా బ్రాంచ్ మేనేజర్ వైకుంఠం ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి ఏజంట్లకు స్వీట్లను పంచిపెట్టారు. అనంతరం జీవిత భీమా సంస్థ నిర్వహించిన పోటీలలో లక్ష్యాలను సాధించిన ఏజంట్లను బ్రాంచ్ మేనేజర్ షీల్డులను బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డవలప్ మెంట్ ఆఫీసర్ షణ్ముఖమ్, తిప్పే నరసప్ప, దేవరళ్లప్ప, గంగాధర్, నరసింహులు, హనుమంత రాయప్ప, నాగ భూషణ, లక్ష్మీ నరసప్ప తదితరులు పాల్గొన్నారు



ఏజంట్లను సన్మానిస్తున్న మేనేజర్ ←

04ATP31_04ATP31.qxd 26-01-2025 PM 11:59 Page 1



# మహానీయుల స్ఫూర్తితో ప్రజలకు సేవలందిస్తున్నాం

## - 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, జనవరి 26 ప్రభాతవార్త

స్వాతంత్య్రం కోసం ఎంతో మంది నాయకులు ఎన్నో త్యాగాలు చేశారని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ పాలన సాగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో పలు చోట్ల జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా అర్బన్ టిడిపి కార్యాలయంలో జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న నాయకులు

ఈ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, ముఖ్య నాయకులతో పాల్గొన్నారు. ఆ తర్వాత అనంతపురం నగర పాలక సంస్థ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అసిస్టెంట్ కలెక్టర్, కమిషనర్ వినూత్న, మేయర్ వసీంతో, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ సిబ్బంది, కలసి పాల్గొన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ తర్వాత పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ వివిధ శాఖలకు సంబం ధించిన శకటాల ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానంతరం మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా 1950 జనవరి 26 నుంచి మనం జరుపు కుంటున్నామన్నారు. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పోరాడిన మహానీయులందరిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. గతంలో ఏపిలో అదే భారత రాజ్యాంగం పరిహాసానికి, ధిక్కారానికి గురయ్యాయని, కానీ ఇప్పుడు ఏపిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో నిజమైన రాజ్యాంగం అమలవుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న పోలీసు జాగిలాల విన్యాసాలు

## - తిలకించిన జిల్లా కలెక్టర్, ఎస్పీలు, ఇతర ప్రముఖులు

అనంతపురం, జనవరి 26 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఆదివారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పోలీసు జాగిలాలైన లియో, వాగా, షైనీ, విక్కీలు ముందుగా ఈ వేడుకలకు ముఖ్య అతిథి అయిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ పి.జగదీష్‌లకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం గౌరవ వందనం చేశారు. విన్యాసాలలో భాగంగా, మత్తుపదార్థాలు ఉంచిన బాక్సులను వెలికి తీశాయి. పెద్ద పెద్ద ప్రమాదాలను తప్పించడానికి ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది. ఆ తర్వాత తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా దాటు కుంటూ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను సులువుగా చేశాయి. అనంతరం అపరిచిత వ్యక్తులు ఇచ్చే ఆహారాలను పోలీసు జాగిలాలు స్వీకరించకుండా తిరస్కరించే విన్యాసం వీక్షకులను ఆకట్టుకుంది. ఈ నాలుగు జాగిలాలు పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను పసిగట్టడం, హత్యలు, దొంగతనాలు జరిగిన సందర్భాలలో నిందితులను గుర్తించడం కోసం మంగళగిరి ప్రత్యేకంగా 8 నెలల శిక్షణ కూడా పొందాయి. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ఎ.ఆర్.అదనపు ఎస్పీ, డిఎస్పీల పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ జాఫర్ ఆధ్వర్యంలో డాక్టర్ హ్యాండ్లర్స్ సూర్యనారాయణ, మనోహర్, బీమ్లానాయక్, చాంద్ టపాలు జాగిలాల విన్యాసాలకు మంచి తర్ఫీదునిచ్చారు.











గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు జాగిలాల విన్యాసాలు

# పది సూత్రాలతో రాబోయే ఐదేళ్లలో తలసరి ఆదాయానానిరెట్టింపు చేస్తాం

## - జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

అనంతపురం కలెక్టరేట్ జనవరి 26 ప్రభాతవార్త

సంపన్న, ఆరోగ్య మరియు ఆనందమైన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 10 సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ ను రాబోయే 5 సంవత్సరాలలో జిల్లా తలసరి ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రణాళిక చేస్తామన్నారు.. 76వ గణతంత్ర దినోత్సవ సంతోష సమయాన మన అనంతపురం జిల్లాను అన్నిరంగాలలో ముందంజలో ఉంచటానికి కృషి చేస్తామన్నారు1. పేదరిక నిర్మూలనలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద పింఛన్ మొత్తాన్ని పెంచి ప్రతినెలా ఒకటవ తేదీనే ఉదయం 6 గంటలకు ఇస్తున్నామన్నారు. ఇంటి స్థలం లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం కేటాయించి ఇళ్లు మంజూరు చేస్తాం.2. ఉపాధి కల్పనలో భాగంగా జిల్లాలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగాన్ని పారద్రోలేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా సీడాప్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణతో పాటు భోజనం, వసతి కల్పించి, ప్రైవేట్ సంస్థల నందు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు.3. నైపుణ్యం - మానవవనరుల అభివృద్ధిలో భాగంగా నాణ్యమైన విద్యాబోధనతో ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెంచేలా, ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలోని 1,692 పాఠశాలల్లో ఒక లక్షా 86 వేల 166 మంది 1 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నాం. గతేడాది జూలై నుంచి డిసెంబర్ వరకు 79 బాల్య వివాహాలను నిలుపుదల చేశాం.4. నీటి సంరక్షణలో భాగంగా హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టుకు ఈ ఏడాది 40 టీఎంసీల నీటిని కేటాయించగా, 19.692 టిఎంసిల నీరు వాడుకున్నాం. జిల్లాలో 34 చెరువులను నీటితో నింపాం. హెచ్ఎన్ఎస్ఎస్ నీటితో భైరవానితిప్ప ప్రాజెక్ట్ మరియు ఇతర చెరువులు నింపేందుకు సంబంధించిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నాడు.5. సాగులో అధునాతన సాంకేతికతలో భాగంగా రైతు సంక్షేమమే ధ్యేయంగా పీఎం కిసాన్ పథకం కింద 202425వ ఏడాది జిల్లాలో 2 లక్షల 79 వేల రైతు కుటుంబాలకు 111 కోట్ల 41 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు.6. మౌలిక సదుపాయాల కల్పన కోసం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 112 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, మురుగునీటి కాలువలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నామన్నారు.7. ఇంధన వనరుల వినియోగంలో భాగంగా జిల్లాలో ఉన్న 1 లక్ష 84 వేల 540 వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు ప్రతి రోజు 9 గంటల విద్యుత్ ను సరఫరా చేస్తున్నామన్నారు.

8. నాణ్యమైన ఉత్పత్తులు అందించడంలో భాగంగా జిల్లాలో 8,450 మంది రైతులు 10,250 హెక్టార్లలో అరటిని సాగు చేసి 6.5 లక్షల మెట్రిక్ టన్నుల పంటను ఉత్పత్తి చేస్తున్నారన్నారు. 9. స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 575 గ్రామపంచాయతీలలో త్రాగునీరు, పారిశుద్ధ నిర్వహణ, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు.10. అన్ని రంగాల్లో విస్తృత సాంకేతికతలో భాగంగా ప్రభుత్వ శాఖలలో నూతన టెక్నాలజీ అందుకోవాలన్న ఉద్దేశంతో పైన అధికారులకు శిక్షణ కల్పించాం. దీనిని మరింత విస్తృతం చేస్తాం. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ప్రజా వేదిక, ప్రతి సోమవారం కలెక్టర్ వారి కార్యాలయంలో నిర్వహిస్తున్నామన్నారు.ప్రస్తుతం జిల్లాలో కనేకల్ మండలం రచ్చుమర్రి రీచ్ ద్వారా ఉచిత ఇసుకను అందిస్తున్నామ న్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భూముల రి సర్వే ప్రారంభించామన్నారు.గణతంత్ర దినోత్సవ శుభ దినాన జిల్లా అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్న జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, జిల్లాకు చెందిన మంత్రి కి, పార్లమెంటు సభ్యులకు, శాసనమండలి సభ్యులకు, శాసన సభ్యులకు, ఇతర ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం సహకరిస్తూ ప్రజలకు న్యాయ సేవలు అందిస్తున్న జిల్లా జడ్జికి, శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న జిల్లా యస్.పి.కి, వారి సిబ్బందికి, ప్రభుత్వ అధికారులు, వారి సిబ్బందికి, రాజకీయ పక్షాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, బ్యాంకర్లు, మీడియా ప్రతినిధులు, జిల్లా ప్రజలందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం వేదిక ముందు నుంచి పరేడ్ బృందం నిష్క్రమించగా, వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ.మాలోల, ఆర్డీవోలు కేశవ నాయుడు, వసంత బాబు, సిపిఓ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, ఎస్డీసి శిరీష, డిపిఎం ఆనంద్, జడ్పి సిఈఓ ఆర్.రామచంద్ర రెడ్డి, సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సర్వే ఏడి రూప్ల నాయక్, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఫిషరీష్ డిడి శ్రీనివాసనాయక్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి రామసుబ్బారెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, డివిఈవో వెంకటరమణ నాయక్, బీసీ వెల్ఫేర్ ఈడి సుబ్రహ్మణ్యం, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, వసంతలత, రియాజుద్దీన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, తహసీల్దార్ లు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్లేయులనే అడవుల్లోకి తరిమిన పోరాట యోధుడు వడ్డే ఓబన్న..!

మడకశిర టౌన్ జనవరి 26 ప్రభాతవార్త ,

మడకశిర చరిత్రలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతిగా బ్రిటీష్ వారిని అడవుల్లోకి తరమిన గొప్ప పోరాటయోధుడు వడ్డే ఓబన్న అని మడకశిర ఎమ్మెల్యే బీటీడీ బోర్డు సభ్యులు ఎంఎస్ రాజు . మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , కర్ణాటక తాలూకా పావగడ ఎమ్మెల్యే వెంకటేష్ ఖి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణలు పేర్కొన్నారు. మడకశిర నియోజకవర్గం అమిదాల గొంది పంచాయతీ ఏఆర్ రోప్పం గ్రామంలో ఆదివారం వడ్డే ఓబన్న విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,లు మాట్లాడుతూ: మడకశిర పట్టణంలో వడ్డే ఓబన్న విగ్రహం ఏర్పాటు చేసి వడ్డే ఓబన్న సర్కిల్ గా నామకరణం చేస్తామని ప్రకటించారు. ఎస్సి,ఎస్టీ , బీసీ మైనార్టీ స్వతంత్ర సమరయోధుల వీర నాయకుల చరిత్రను రాబోవు తరాలకు తెలియజేసే విధంగా విగ్రహాలు ఏరాటు చేసి రాబోవు తరానికి వారి చరిత్రను తెలిసే విధంగా చూసే బాధ్యత మనందరిపై ఉందని సూచించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ లోని వడ్డెర కులస్తులను గుర్తించి వారికి పనిముట్లను భవన నిర్మాణ కార్మి కుల లైసెన్స్‌లను ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వంలోని వచ్చెక సోదరులకు అనేక పదవులు రావడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధికి పాటుపడుతున్నారని తెలిపారు. ఏఆర్ రోప్పం గ్రామానికి వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే ఎంఎల్ ఎ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పవగడ ఎమ్మెల్యే వెంకటేష్ ఖి జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రా యపాటి అరుణలకు అభి వందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో,సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, మాజీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ళ మురళి ఖిరాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి , మున్సిపల్ కాంట్రాక్టర్ బా పన్న ఖిమాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రఘురాం, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, సర్పంచ్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, యూనిట్ ఇంచార్జ్ రామ చంద్ర, , భాస్కర్ రెడ్డి, సురప్ప, సిద్ధప్ప,, వడ్డెర సంఘం కుల బాంధవులు నాయకులు పాల్గొన్నారు.



ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, వడ్డెర సంఘం కులస్థులు,

# ధర్మవరంలో టిడిపి నాయకుల పై దాడి...!

## కర్రలు,రాళ్ల దాడిలో చిన్నారి సహా నలుగురికి తీవ్ర గాయాలు... పలు వాహనాల ధ్వంసం... పరిస్థితిని సమీక్షించిన డీ.ఎస్.పీ హేమంత్ కుమార్.. ప్రత్యేక బలగాల రాకతో పరిస్థితి అదుపులోకి...!

ధర్మవరం, జనవరి 26, ప్రభాతవార్తిపబ్లిక్ డే రోజునే ధర్మవరంలో టిడిపి నాయకుల పై దాడి సంఘటన సంచలనం సృష్టించింది. తెలుగుదేశం నాయకుల పై వైసీపీ నుంచిబీజేపీలోకి చేరనున్న కృష్ణాపురం జమీర్ ఆయన వర్గీయులు టిడిపి నాయకుల పై దాడి చేయడంతో ఓ చిన్నారితో పాటు మరో నలుగురికి తీవ్ర గాయాలు అవ్వడమే కాకుండా పలు వాహనాలను ధ్వంసం చేసిన సంఘటన ర ఆదివారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో టిడిపికి చెందిన షాహీర్ ,జావీద్, భాను ప్రకాష్ 12 ఏళ్ల చిన్నారి ఉభేష్ తోపాటు చిన్నారు లోకేష్ ఉస్మాన్ లకు తీవ్ర గాయాలయ్యాయి పోలీసులు తెలిపిన వివరాల మేరకు వైసీపీకి చెందిన కృష్ణాపురం జమీర్ అహ్మద్ వైసీపీ పార్టీ నుండి బిజెపి పార్టీలో చేరేందుకు ప్రయత్నాలు చేయడమే కాకుండా ఇటీవల మంత్రి సత్య కుమార్‌ను కలిసి బిజెపిలోకి చేరెందుకు గ్రీన్ సిగ్నల్ తీసుకున్నట్టు ఆయన వర్గీయులు తెలిపారు. అప్పటినుండి అనధికారికంగా బిజెపిలో కొనసాగుతూ నేడో రేపో బిజెపిలో చేరడానికి సన్నాహాలు చేసుకుంటున్న నేపథ్యంలో టిడిపి కి చెందిన కొందరు నాయకులు ఒక స్కార్పియో, ఫార్చునర్ వాహనాలలో అటువైపుగా వెళ్తున్న సందర్భంలో కృష్ణాపురం జమీర్ వర్గీయులు చేసుకుంటున్న ఏర్పాట్ల ప్రాంతంలోకి వాహనాలు చేరుకోగానే ఒక్కసారిగా రాళ్లు కట్టెలతో దాడి చేసి వాహనాలను ధ్వంసం చేయడం జరిగిందని టిడిపి నాయకులు షామీర్, చెన్నూరు లోకేష్ తెలిపారు. ఈ సందర్భంలోనే తాము వాహనాలలో నుండి దిగి మాపై రాళ్లు ఎందుకు విసురుతున్నారని ప్రశ్నించగా ఒక్కసారిగా రాళ్లు కర్రలతో వాహనాల ధ్వంసం చేసి తమపై దాడి చేశారని బాధితులు పేర్కొన్నారు. తమ వాహనాలను ధ్వంసం చేయగా గాజుపింకులు మీద పడడంతో విధిలేక కిందికి దిగామని ఆ సమయంలో తమపై చుట్టుముట్టి కర్రలతో దాడి చేసి అత్యాయత్నం చేశారని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన జరిగిన సమయంలో పోలీసులు అక్కడ ఉండడం వల్ల తమకు ప్రాణహాని తప్పిందని వారి దాడిలో ప్రాణాలతో బయటపడ్డామని బాధితులు తెలిపారు. సంఘటన స్థలం నుండి పోలీసుల సహాయంతో తప్పించుకుని పోలీస్ స్టేషన్కు చేరుకోవడం తో సంఘటన జరిగిన విషయం తెలుసుకొని అప్పటికే టిడిపి శ్రేణులు భారీగా ధర్మవరం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ప్రాంతానికి చేరుకుని బాధితులకు అండగా నిలిచారన్నారు.





దాడిలో గాయపడిన టిడిపి నాయకులు

బాధితులను పోలీసులు ప్రాథమిక వైద్యం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసు బందోబస్తు మధ్య తరలించి చికిత్సలు చేయించారు. గతంలో సైతం ఇదే టిడిపి నాయకుల పై దాడి చేసిన జమీర్ ఆయన వర్గీయులు:: గత వైసిపి ప్రభుత్వం హయాంలోనూ కృష్ణాపురం జమీర్ వైసీపీలో చేరి ప్రస్తుత టిడిపి నాయకులైన షామీర్ ఆయన వర్గీయులపై దాడికి పాల్పడినట్టు గతంలో కూడా కేసులు పెట్టుకున్నట్టు బాధితులు తెలి పారు. జమీర్ వర్గీలు సుదీర్ఘకాలం పాటు టిడిపిలో కొనసాగుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఏడాది ముందే టిడిపిని వదిలి వైసీపీలోకి చేరడం జరిగిందని. వైసీపీలోకి చేరిన నెలలోపే టిడిపికి చెందిన ముగ్గురు ముస్లిం సోదరులపై విచక్షణారహితంగా దాడి చేసి అప్పట్లో కేసు కూడా మీద వేసుకున్నట్టు టిడిపి వర్గీయులు ఆరోపిస్తున్నారు. వైసిపి హయాంలో టిడిపి కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసి ప్రస్తుతం కృష్ణా పురం జమీర్ బిజెపి పంచన చేరి మరో మరో టిడిపి వర్గీయులను ఇబ్బం దులకు గురి చేస్తారనే విషయాన్ని టిడిపి నాయకులు జీర్ణించుకోలేక గత ప్రభుత్వ హయాంలో టిడిపి కార్యకర్తలపై దాడులకు పాల్పడిన జమీర్ కుటుంబ సభ్యులను ఆయన వర్గీయులను ఎన్డీఏ కూటమిలో భాగమైన బిజెపి పార్టీలోకి ఎలా చేర్చుకుంటారని టిడిపి కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. పరిస్థితి స్పష్టంగా అర్థం అవుతున్నప్పటికీ బిజెపి నాయకులు జమీర్ కుటుంబ సభ్యులను వర్గీయులను పార్టీలోకి ఎలా చేర్చుకుంటారని టిడిపి వర్గీయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరి స్థితి అదుపు చేసేందుకు భారీగా పోలీసు బందోబస్తు ..... ఎన్డీఏ కుటు ంబంలోని టిడిపి బిజెపి వర్గీల మధ్య దాడులు జరగడం ఏకంగా టిడిపి నాయకుల పై భౌతిక దాడులు పాల్పడుతూ వారి వాహనాలు ధ్వంసం చేయడంతో టిడిపి వర్గీయులు వేలాదిగా తిరుగుబాటుకు రంగం సిద్ధం చేశారు. పరిస్థితిని పసికట్టిన డిఎస్పి హేమంత్ కుమార్ ప్రత్యేక బలగాలను మోహరించి ఎప్పటికప్పుడు అధినాయకులతో చర్చించి పరిస్థితిని గాడిన పెట్టడంతో పరిస్థితి చెక్కబడిందని డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అంతే కాకుండా ఆసుపత్రి వద్ద ప్రత్యేక బలగాలను మోహరింపజేసి దాడులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా బందోబస్తు నిర్వహించడం జరిగిందని డిఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. సంఘటన జరిగిన విషయాన్ని తెలుసుకుని పట్టణ నలుమూలల నుండి టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు భారీగా చేరుకున్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు జిల్లా అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు కూడా ధర్మవరం చేరుకుని బందోబస్తును పరిశీలించారు.

# కూటమి వైఫల్యాలపై పోరాటాలకు సిద్ధం కండి

## - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 26 ప్రభాతవార్త

కూటమి వైఫల్యాలపై ప్రజా మద్దతుతో పోరాటానికి సిద్ధం కావాలని నగర అనుబంధ సంఘాల అధ్యక్షులకు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. అనంతపురం అర్బన్ చేనేత విభాగం అధ్యక్షులు దేవాంగం రామయ్య, రైతు విభాగం అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డిలు వేర్వేరుగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని కలిసి జిల్లా కమిటీలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి బొకేలను, మెమెంటోలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వంకు రానివిధంగా ఏడు నెలల పాలనలోనే కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోందన్నారు. అన్ని వర్గాలకు మోసం చేసిన చరిత్ర కూటమి ప్రభుత్వానికి వచ్చిందన్నారు. ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయకపోగా ధరలు విపరీతంగా ఏడు నెలల కూటమి పాలనలో పెరిగిపోయాయన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అనుబంధ సంఘాలపై ఉందన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాసరెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు సాకే చంద్ర, సైఫుల్లా బేగ్, ఓబిరెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, శ్రీదేవి, జిల్లా టాస్క్‌ఫోర్స్ సభ్యులు బిసి రమేష్‌గౌడ్, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, నాయకులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, హుస్సేన్, అంజి, కాకర్ల శీన, దౌలా, కార్పొరేటర్లు కమల్‌భూషణ్, లాలూ, మహిళా నేతలు కృష్ణవేణి, భారతి, శోభ, ఉమా, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీలు మల్లెల వేణుగోపాల్, శేఖర్‌బాబు, అనుబంధ సంఘాల నగరాధ్యక్షులు కేశవరెడ్డి, సతీష్, జెసిఎస్ కన్వీనర్ వెన్నం శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అనంతను సన్మానిస్తున్న దేవాంగం రామయ్య



అనంతకు పుష్పగుచ్ఛం అందిస్తున్న నాగేశ్వర్‌రెడ్డి

# పెనుకొండ ఘటన బాధాకరం ..

## అన్ని వర్గాలు సంయమనం పాటించాలి మంత్రి సవిత ,ఎంపీ బికే పార్థసారథి

పెనుకొండ జనవరి 26 ప్రభాతవా పట్టణంలో శనివారం రాత్రి ఇరువురి మధ్య జరిగిన ఘటన బాధాకరమని ఘటన యాదృచ్ఛికంగా జరిగిందేనని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి శాఖ మంత్రి సంజీవరెడ్డి గారి సవిత హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథిలు వేరువేరు ప్రకటనలలో పేర్కొన్నారు. పట్టణం మతసామరస్యానికి మతసామరస్యానికి శాంతి భద్రతలకు మారు పేరన్నారు. ఇద్దరి మధ్య జరిగిన ఘటనను రాజకీయంగా మతపరంగా కుల పరంగా చూడవద్దని అందరికీ వారు విజ్ఞప్తి చేశారు.. అన్ని వర్గీయుల పెద్దలు మేధావులు ఘటనను ఉధృతం కాకుండా చూడాలని కోరారు పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకొని శాంతిభద్రతలు కాపాడాలని సూచించారు. ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలన్నారు సంఘటనపై ఎవరైనా స్వార్థ ప్రయోజనాలకోసం అమాయక ప్రజలను యువతను తప్పు ద్రోవ పట్టించే ప్రయత్నంలో అమాయకులు యువత బలి కావద్దని కోరారు

# మహానీయుల త్యాగాలను మరువరాదు

## - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, జనవరి 26 ప్రభాతవార్త

మహానీయుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను మరువరాదని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డిలతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మహానీయులు మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సాధన కోసం ఎందరో ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. బ్రిటీష్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి పోరాడి వారి చేసిన త్యాగాల వల్లే నేడు మనం స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామన్నారు. వారు చూపిన మార్గంలో నడవడమే వారికి మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు పార్టీ శ్రేణులో పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు

# తోపుదుర్తి మహేష్‌రెడ్డి మరణం వెనుక చాలా అనుమానాలు ఉన్నాయి

## - గత కొన్ని రోజులుగా ప్రకాష్‌రెడ్డి సోదరుడు రాజారెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నాడు
## - ఈ క్రమంలో మహేష్‌రెడ్డి రైలు పట్టాలపై శవమై కనిపించడం అనుమానాలకు తావిస్తోంది
## - దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలి : పరిటాల శ్రీరామ్

అనంతపురం, జనవరి 26 ప్రభాతవార్త బ్యూరో

ఆత్మకరు మండలం తోపుదుర్తిగ్రామానికి చెందిన తోపుదుర్తి మహేష్‌రెడ్డి మరణం వెనుక చాలా అనుమానాలు ఉన్నాయని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమలదొడ్డి-నాగిరెడ్డిపల్లి మార్గంలో ఉన్న రైల్వే పట్టాలపై తోపుదుర్తి మహేష్‌రెడ్డి శవమై కనిపించడం తీవ్ర సంచలనం రేపింది. విషయం తెలుసుకున్న పరిటాల శ్రీరామ్ అనంతపురం ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీ వద్దకు చేరుకొని మహేష్‌రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మహేష్‌రెడ్డి తల్లిదండ్రులను ఓదార్చారు. యువకుడు, ధైర్యవంతుడైన మహేష్‌రెడ్డి మరణంచాలా బాధాకరమని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు. 2019 తర్వాత తోపుదుర్తి మహేష్‌రెడ్డి తనను కలిశాడని, అప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆయన సోదరులు అతన్ని టార్గెట్ చేశారన్నారు. వారి భూముల విషయంలో లేని సమస్యలు సృష్టించి ఇబ్బందులు పెట్టారన్నారు. అక్రమంగా కేసులు పెట్టి చాలా సార్లు కొట్టారన్నారు. ఆ క్రమంలో తమ పేరు చెప్పాలని ఎన్నిసార్లు ఒత్తిడి తెచ్చినా మహేష్‌రెడ్డి ధైర్యంగా నిలబడ్డారన్నారు. గత కొన్ని రోజులుగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సోదరుడు రాజారెడ్డి, మహేష్‌రెడ్డితోఅతని తండ్రికి ఫోన్ చేసి బెదిరింపులకు దిగాడన్నారు. ఇందుకు ఫేస్‌బుక్‌లో ఉన్న కొన్ని పోస్టులే సాక్ష్యమన్నారు. ఈ క్రమంలోనే అతనురైలు పట్టాలపై శవమై కనిపించడం చాలా అనుమానాలకు తావిస్తోందన్నారు. అయితే దీనిని ఆత్మహత్యగా చిత్రీకరించి పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.మహేష్‌రెడ్డి మరణానికి వేరే కారణాలు ఉన్నాయని చెప్పే ప్రయత్నం కూడా చేస్తున్నారన్నారు. కానీ పోలీసులు దీనిపై నిష్పక్షపాతంగా విచారణ చేయాలని పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. మహేష్‌రెడ్డి మరణంతో తోపుదుర్తి గ్రామంతోపాటు నియోజకవర్గంలో ప్రతి ఒక్కర్నీ కలచివేసిందన్నారు. ప్రకాష్‌రెడ్డి సోదరులు తమ సొంత గ్రామానికి చెందిన యువకునిపై ఇలా కక్షకట్టడం దుర్మార్గమన్నారు. మహేష్‌రెడ్డికి కూడా వారి పిల్లలకు ఉన్న వయసు ఉంటుందని, వారి కళ్ల ముందే పుట్టి పెరిగాడని, అలాంటి వ్యక్తి విషయంలో కక్ష కట్టి వేదించడం సరైనంది కాదన్నారు. ఈ విషయంలో ఎస్పీని కలుస్తామని అవసరమైతే ఉన్నతస్థాయి ఫిర్యాదు కూడా చేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.



నివాళులు అర్పిస్తున్న పరిటాల శ్రీరామ్



మహేష్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న పరిటాల శ్రీరామ్

# ప్రతిభకు గుర్తింపు అవార్డులే

## - జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

ప్రతిభకు గుర్తింపుగా అవార్డులు నిలుస్తాయని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జడ్పి కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. జడ్పి సీఈఓ రామచంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా శాంతి కపోతాలు(పావురాలు)లను ఎగురవేశారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ..ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా స్వాతంత్ర్య సాధన సాధ్యమైందన్నారు. మ హానీయులు చూపిన మ ఆర్గంలో ప్రతి ఒక్కరు నిలుద్దామని కొనియాడారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఎంపిడిఓగా ఎంపికైన బ్రహ్మసముద్రం నందకిషోర్‌తోపాటు పలువురు అవార్డు పొందిన ఉద్యోగులను జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, రామ్చంద్రారెడ్డిలు అభినందించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.